విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

గురువారం, నవంబర్ 28 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 52

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

- మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్టానానిదే నిర్ణయం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా

వివరాలు 2లో

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 27:** మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహాదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రక టించుకుంది.

వివరాలు 2లో


## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 27:** తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం

వివరాలు 2లో



పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై

## హైకోర్టు ఆగ్రహం

- చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

వివరాలు 2లో

## నాది బీజేపీ డీఎన్ఏ

- ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు
- ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడు తున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు.

వివరాలు 2లో

## గౌతమ్ అదానీపై గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, నవంబర్ 27:** అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని

వివరాలు 2లో

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

- నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?
- కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత



వివరాలు 32



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి పొన్నం ప్రభాకర్

4 లో

# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

(మొదటి పేజీ తరువాయి)

అప్పర్? డివిజన్ క్లర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

### చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

**హైదరాబాద్, నవంబర్ 27:** నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి



పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

# గౌతమ్ అదానీపై గందరగోళం..

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదింస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు.

# ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

- నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?
- కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, నవంబర్ 27:** ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయి జన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారు జామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బంధిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నా యన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు.

# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

(మొదటి పేజీ తరువాయి)

అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుం దన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకో వడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామ న్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు.

# నాది బీజేపీ డీఎన్ఏ..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి: ఐటి మంత్రి...



**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణాతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేం దుకు బల్గేరియా ఆసక్తితో ఉందని భారత్ లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు. బుధ వారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో భేటీ అయ్యారు.ఆ దేశపు కాన్సు లేట్, సుచిర్ ఇండియా ఇన్ ఫ్రా సిఇఓ డా. కిరణ్ కుమార్ ఆయనతో ఉన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రా మిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు డా.నికోలాయ్ యాంకోవ్ సంసిద్ధత వ్యక్తం చేసారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతకుంట వెంకటరమణా రావు (పెద్దపల్లి), మందుల సామేల్ (తుంగతుర్తి), పరిశ్రమల శాఖ కమిషనర్ డా. మల్సూర్, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్ లు పాల్గొన్నారు.

# దిలావర్పూర్‌లో ఉద్రిక్తత... పోలీసులపై రాళ్ల దాడి



**/నిర్మల్:నవంబర్ 27:** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ రైతులు ఆందోళనలు చేపట్టారు. 61వ నెంబర్ జాతీయ రహదారిపై ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నాలుగు గ్రామాల రైతులు నిరసనలు తెలిపారు. మంగళవారం నుంచి స్థానికులు ఆందోళన చేస్తున్నారు. నిన్న ఆర్‌డిఓను నాలుగు గ్రామాల రైతులు నిర్బంధించారు. పోలీసులపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. పురుగుమందు డబ్బాలతో మహిళలు నిరసన తెలిపారు. రోడ్లపైకి ఒక్కసారిగా ఆందోళనకారులు దూసుకొచ్చారు. ఈ ఆందోళనతో 10 కిలోమీటర్ల మీర వాహనాలు నిలిచిపోయాయి. భైంసా నుండి వచ్చే వాహనాలను కల్లూర్, నర్సాపూర్ గ్రామాల నుండి నిర్మల్ వెళ్లడానికి మళ్ళించారు. నిర్మల్ నుండి భైంసా వెళ్లే వాహనాలను నాలుగు సిరివాపూర్ గ్రామం వద్ద నిలిపివేశారు. దీని వల్ల వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయి.

# నూతన జిల్లా డిఆర్ఓగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఆర్ఓ భుజంగరావు**
**శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి.**



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,27, మెదక్ టుడే న్యూస్:**బుధవారం మెదక్ జిల్లా డిఆర్ఓగా నియామకమైన భుజంగరావు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డిఆర్ఓగా ప్రభుత్వం నియమించింది అని తెలిపారు రెవిన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓకి సంబంధిత అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ 55,000 కుటుంబాల పూర్తి

**డేటా ఎంట్రీ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**(మెదక్ ప్రతినిధి)నవంబర్,27, మెదక్ టుడే న్యూస్:**బుధవారం రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో,ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శి ంచి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులని ఆడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాలను పాటిస్తూ తొందర కంటే పారదర్శక డేటా ఎంట్రీ లక్ష్యంగాపని చేస్తున్నామన్నారు, ఇప్పటివరకు జిల్లాలో సర్వే ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నామని, జిల్లాలో డేటా ఎంట్రీ 55,000 కుటుంబాలకు పూర్తయిందని తెలిపారు.ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేలో అందించిన సమగ్ర సమాచారాన్ని గోప్యతతో ట్రంకు బాక్సులో భద్రపరిచి ఎంపీడీవో ఆధ్వర్యంలో, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నట్లు తెలిపారు.ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమన్వయంతో డేటా ఎంట్రీ రాబోవు వారం రోజుల్లో తుది దశకు చేరుకుంటుందన్నారు.డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ రజని,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కె. ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టి వేసింది



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,27, మెదక్ టుడే న్యూస్:**
జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ను పరిశీలించి, ఈవీఎంల ట్యాంపరింగ్కు సంబంధించిన వాదనలను తిరస్కరించింది.ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించడం తగదని స్పష్టం చేసింది.ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు.కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదు.అని ధర్మాసనం వ్యాఖ్యానించింది,ఈతీర్పు.ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందనిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ విషయాన్నీ రాష్ట్ర ఎన్నికల అధికారి వివిధ ప్రచార మాధ్యామాలు , మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి ఈవీఎంల పైన అవగాహన కల్పించాలని సూచించినట్లు కలెక్టర్ తెలిపారు.ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కోరారు.

## జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి
# స్పెషల్ డ్రైవ్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ నిర్వహణ





**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.**
**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి.**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,27, మెదక్ టుడే న్యూస్:**
బుధవారం రామాయంపేట మండలం అక్కన్నపేట్ గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ రజనీతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు కొనుగోలు చేసిన 1,73,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీస్, ట్రక్ షీట్ జనరేట్, మిల్లర్స్ రసీదు పూర్తి చేసుకోవాలి అన్నారు. ట్యాబ్ ఎంట్రీలో అలసత్వం పనికిరాదని తెలిపారు. ఇవన్నీ పూర్తి చేసిన పక్షంలో.అప్పుడు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా త్వరితగతిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవ్వటం జరుగుతుందని తెలిపారు.

తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చిత్తశుద్ధితో వ్యవహరించి రైతులకు న్యాయం జరిగే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అదే విధంగా లారీలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేపట్టాలన్నారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ రజని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

# వసతిగృహాల విద్యార్థుల కు అందించే మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**(మెదక్ ప్రతినిధి)నవంబర్, 27,మెదక్ టుడే న్యూస్:**
బుధవారం రామాయంపేట కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల, కళాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా విద్యార్థులను సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగితెలుసుకున్నారు.ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే తక్షణమే మార్చాలని ఆదేశించారు.నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు.మెనూ పాటించాలనిఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు అన్ని సంక్షేమ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సౌకర్యాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని సమావేశాల ద్వారా ఆదేశించిన మేరకు సరికొత్త మెనూ కూడా వారం రోజుల్లో అందుబాటులో ఉంటుందని ఈమెను పగడ్బందీగా అమలు చేస్తామన్నారు.జిల్లాలో 105 రెసిడెన్షియల్ స్కూల్స్ , కళాశాలలు, వసతి గృహాల్లో,897 ప్రభుత్వ పాఠ శాలల పర్యవేక్షణకు జిల్లా స్థాయి,మండల స్థాయి,డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారుల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రొఫార్మాని ప్రత్యేక అధికారులకు ఇవ్వడం జరిగిందని ఆ ప్రొఫార్మా ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాల్లో,స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత ఎగ్గు సరఫరా, వంటపాత్రలు పరిశుభ్రత వీటన్నింటిపై పటిష్ట పర్యవేక్షణ, అవసత్వంపై చర్యలుతీ సుకుంటున్నామన్నారు. మండల స్థాయి లో గెజిటర్ ర్యాంకు ఉన్న జిపి ప్రత్యేక అధికారులు ద్వారా



కూడా మూడు రోజుల్లో వారి పరిధిలో ఉన్న అంగ న్వాడి సెంటర్స్ రోగులకు భోజనం అందించే నర్సాపూర్, తూప్రాన్, మెదక్ ఆస్పత్రులను సంబంధిత ఆర్డిఓ ద్వారా పరిశీలనకు ఆదేశించడం జరిగిం దన్నారు. మెనూలో క్వాలిటీ,క్వాంటిటీ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి ఈ శనివారం అన్ని సంక్షేమ, రెసిడెన్షియల్, హాస్టల్స్, వంట తయారు చేసే సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ కు వంట ఉండే విధానం, వడ్డించే విధానం, కూరగాయల నాణ్యత, స్టోర్ రూమ్ పరిశుభ్రత, ఈ అంశాలపై వాక్కు వల్ కాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు.పోషకాహారం సరిపడా అందించేలా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పల్లె పల్లెకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు

## తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,27, మెదక్ టుడే న్యూస్:**
మెదక్ జిల్లా రామాయం పేట, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్రబుధవారం మెదక్ జిల్లా రామాయం పేట్, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్ర చేరుకోవడం జరిగింది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు టీం లీడర్ సిద్దులు తెలిపారు.సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలం గాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు



తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు నిర్వహించిమహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు.పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించి, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దిందని అన్నారు.దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం అందించే ఇంత మంచి సంక్షేమ పథకాలను ప్రజలంతా కూడా ఆదరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు,కారంగుల మాధవి ,
శివొల్ల కృష్ణ,జింక దేవదాసు,. సందుర్ల శేఖర్,ఆస రామారావు,బిట్లఎల్లయ్య .టెక్మాల్ విజయ లక్ష్మి,తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి పొన్నం ప్రభాకర్







**న్యూఢిల్లీ:** సమావేశంలో కేంద్రం మంత్రి వద్ద ప్రస్తావించిన అంశాలు:తెలంగాణలో రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్లను వాహన్ పోర్టల్ కు ,డ్రైవింగ్ లైసెన్సులు సారథి పోర్టలకు మార్చడం, వాహన స్క్రాపింగ్ సౌకర్యాల ఏర్పాటు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటు రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. రెండు రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ (RVSF) కేంద్రాలు ఇప్పటికే ఆమోదించబడ్డాయి. 37 (ముప్పై ఏడు) ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్‌నెస్ టెస్టింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి పరిపాలనా అనుమతి ఇవ్వబడింది.ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి, తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు చేసిన మరియు రిజిస్టర్ చేయబడే వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర ప్రభుత్వం మద్దతుకే విజ్ఞప్తి చేసిన అంశాలు:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాం అక్కడ ఈ కింది వాటికి అనుమతి ఇవ్వాలి. ఢిల్లీలోని IDTR తరహాలో 15వ ఫైనాన్స్ కమిషన్ కింద హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాలో డ్రైవర్లకు చాలా శిక్షణ అవసరం ఉన్నందున ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (IDTR) ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి..బహుళ-లేన్ ఆటోమేటిక్ వెహికల్స్ ఫిట్‌నెస్ టెస్టింగ్ స్టేషన్‌ను నిర్మించడానికి అనుమతి ఇవ్వాలి.. రోడ్ సేఫ్టీ కోసం పబ్లిక్ వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలి..హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అమలు కోసం మరియు ఈ-చలాన్‌ల ఆటో జనరేషన్ ద్వారా జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులను గుర్తించాలి.వాహన్ , సారథి సాఫ్ట్‌వేర్‌లకు బదిలీ చేయడం - డిపార్ట్‌మెంట్ వాహనం డేటాను NIC నిర్వహించే నేషనల్ రిజిస్టర్‌కి పోర్ట్ చేయాలి..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే NIC ద్వారా వాహన్/సారథి అమలుకు అనుమతిని ఇచ్చింది. దీని కోసం ప్రత్యేక బృందాన్ని ఉంచాలని NICని ఆదేశించవచ్చు, తద్వారా పోర్టింగ్ వేగంగా డేటాను కోల్పోకుండా చేయవచ్చు. MVIలు మరియు AMVIలకు నాణ్యమైన సాంకేతికంగా ఫీల్డ్ శిక్షణ ఇవ్వడానికి నిధులు మంజూరు చేయాలి. EV ఛార్జింగ్ స్టేషన్ల స్థాపనకు భారీ డిమాండ్ మరియు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని సహకరించాలి .అందుబాటులో ఉన్న 21 డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ఆటోమేట్ చేయడానికి మద్దతు .పారదర్శకంగా మరియు సాంకేతికతతో నడిచే వేగవంతమైన పరీక్ష కోసం 21 డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు.అంతే కాకుండా తన నియోజకవర్గం హుస్నాబాద్ లో పలు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లు గా విస్తరించేందుకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మంత్రితో పాటు ఎంపీలు మల్లు రవి,బలరాం నాయక్,రఘురామ్ రెడ్డి,గడ్డం వంశీ కృష్ణ, సురేష్ షెట్కార్ పాల్గొన్నారు.

# ఘనంగా వికలాంగుల క్రీడోత్సవాలు ప్రారంభించిన మంత్రి



**గచ్చిబౌలి:** గచ్చిబౌలి స్టేడియంలో వికలాంగుల క్రీడోత్సావాలు మంత్రి వర్యులు సీతక్క చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైనవి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా ఎంఎల్సి పట్నం మహేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ ,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తినేని , ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి , సెక్రటరి అనితా రామచంద్రన్ , డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూప్రపంచ వికలాంగుల దినోత్సవము ను వికలాంగులకు పండుగ రోజు లా ఘనంగా జరుపుకుందాం అన్నారు , ఏదో ఒక రకమైన వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మ స్థైర్యం తో, బలమైన సంకల్పం తో వికలాంగులు క్రీడల్లో ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించడం నిజంగా చారిత్రిక అంశం అన్నారు.వరంగల్ బిడ్డ జీవన్ జీ దీప్తి పారా ఒలింపిక్ క్రీడలలో బ్రాంజ్ మెడల్ సాధించి దేశం గర్వించేలా చెసింది అన్నారు ఆమెకి సిఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో మాట్లాడి కోటి రూపాయలు నగదు,500 ల గజాల స్థలం ఇచ్చామని గ్రూపు 2 ఉద్యోగం కూడా త్వరలోనే ఇస్తామని చెప్పారు. వికలాంగులకు ప్రకటించిన 6000 ల పెన్షన్ కూడా వీలైనంత త్వరగా అందిస్తామని,వికలాంగుల సమస్యలు పరిష్కరించాడినికి సిఎం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలోనే బ్యాక్ లాగ్ ఉద్యోగాల ను కూడా నింపుతామని తెలియ జేశారు. పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా వికలాంగులు సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియ జేశారు. శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ...మాట్లాడుతూ రాబోయే స్పోర్ట్స్ పాలసీలో వికలాంగులకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తామని , శాట్స్ ఎల్లప్పుడూ వికలాంగ క్రీడాకారులను ప్రో త్సాహించడానికి సిద్ధంగా ఉంది అని తెలియజేశారు. ముత్తినేని వీరయ్య..వికలాంగుల కో-ఆపరెటివ్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ వికలాంగ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అధునాతనమైన పరికరాల కోసం 3 లక్షలు రూపాయలు కేటాయించేలా, అన్ని రకాల సహాయ ఉపకరణాలు లో 5 % రిజర్వేషన్ నీ కల్పించడానికి మేనేజ్ మెంట్ కమిటీ లో తీర్మానం చేశామని అన్నారు జీవన్ జీ దీప్తి కీ కోటి రూపాయలు నగదు తో పాటు 500 ల గజాల ఇంటి స్థలం, గ్రూప్ 2 ఉద్యోగం కేటాయించి నందుకు పారా స్పోర్ట్స్ గౌరవాధ్యక్షుడు గా,కార్పొరేషన్ చైర్మన్ గా సమస్త వికలాంగుల తరుపున సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్యులు సీతక్క కి, శాట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డీ కి ధన్యవాదాలు తెలిపారు, ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ వికలాంగులు కి ప్రభుత్వం ఎల్లపుడూ అండగా ఉంటుంది అన్నారు.



ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీ గారికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ .. తెలంగాణలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని ఆరా తీసిన ప్రియాంక గాంధీ .

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095- 9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..